RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల్లో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా అర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 175 పేజీలు: 08 బుధవారం10 డిసెంబర్2025



## సంక్రాంతి నుంచి షురూ..
## ఆఫీసులకు వెళ్లక్కర్లేదు..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి ప్రజలు తమ పనులకోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేదు. ప్రభుత్వ సేవలను వచ్చే సంక్రాంతి నుంచి ఆన్‌లైన్లోనే అందించాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందించడం ద్వారా ప్రజలకు సమయం ఆదా అవుతుందని, పనులు సులభతరం అవుతాయని అన్నారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం లేకుండా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్సీ ద్వారా అందజేస్తున్నామని అన్నారు.

## ఫ్యూచర్ సిటీలో సినీ స్టూడియోలు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులను ట్రైన్ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.






## విజన్ 2047
## తెలంగాణకు దిక్సూచి




ప్రజా గొంతుక డెస్క్ విజన్ డాక్యుమెంట్–2047' ఒక దిక్సూచి, భవిష్యత్‌కు దారిచూపే పథకరచన అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.విస్తృతమైన చర్చలు, నిపుణుల సూచనలు, వివిధ రంగాల అభిప్రాయాల ఆధారంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని ఆయన తెలిపారు.విజన్ డాక్యుమెంట్ ప్రభుత్వం మాత్రమే కాదుతెలంగాణ ప్రజలందరిదీ' అని అన్నారు. సమ్మిళిత వృద్ధి, సమానాభివృద్ధి తెలంగాణ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు



## పార్టీ మార్పుపై క్లారిటీ

ప్రజా గొంతుక డెస్క్ ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు మాజీ మంత్రి విడదల రజిని.. బీసీ మహిళపై తప్పుడు ప్రచారం చేయడమే తెలుగుదేశం పార్టీ నేతల లక్ష్యం అని మండిపడ్డారు.. తాను చిలకలూరిపేట నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు.. అసలు సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను నమ్మవద్దు అని విజ్ఞప్తి చేశారు విడుదల రజని.

## 5.75 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు..
## ప్రపంచ దిగ్గజ సంస్థల క్యూ !




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో వివక్ష, పేదరికాన్ని నిర్మూలించడమే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమనీ, విద్య, వ్యవసాయ, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.తెలంగాణ సుస్థిర, సమ్మిళత అభివృద్ధికి బాటలు వేసేలా తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ దార్శనిక పత్రంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సిఎం రేవంత్ మాట్లాడుతూ..విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ఆన్‌లైన్‌లో నాలుగు లక్షల మంది తమ విలువైన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉందని తెలిపారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో కొమ్రంభీం, ఆ తర్వాత భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది పోరాటాలు చేసిన గడ్డ ఇది అని గర్వంగా చెప్పారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు

## ఏపీలో రేషన్‌కార్డుదారులకు
## బిగ్ అలర్ట్



ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం రేషన్ కార్డులు, రేషన్ పంపిణీలో నూతన సంస్కరణలు ప్రవేశపెడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తోంది.క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ రేషన్ కార్డులను ఉచితంగా గత కొద్ది నెలల నుంచి పంపిణీ చేస్తోంది.

## ఫ్యూచర్ సిటీతో 13లక్షల ఉద్యోగాలు



ప్రజా గొంతుక డెస్క్ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో 13లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. ఈ నగరం 13,500 ఎకరాల్లో, 9 లక్షల జనాభాకు ఆవాసంగా మారబోతుందని, ఆరు అర్బన్ జిల్లాలుగా ఏర్పాటు కాబోతుందన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో మంగళవారం 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను శ్రీధర్ బాబు వివరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10
డిసెంబర్2025



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం....

నల్గొండ జిల్లా ప్రతినిధి షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్:09 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామ సర్పంచి అభ్యర్థిగా కొప్పోలు స్వర్ణలత గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోలే రవి అన్నారు సోమవారం వెనిగండ్ల గ్రామంలో గడపగడప ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రేణుక తదితరులు పాల్గొన్నారు

## భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



భారీ మెజార్టీతో గెలిపించాలినల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం బంకాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వున్నం పెద్ద వెంకటేశ్వర్లు కు మద్దతుగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమూల్యమైన ఓటును వెంకటేశ్వర్లుకూ వేయాలని సోమవారం వెంకట్ నగర్ క్యాంపు లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఉన్నం సత్యనారాయణ, అదేవిధంగా ఉన్నం పేరయ్య తదితరులు పాల్గొన్నారు

## మెదక్ పంచాయతీ ఎన్నికల్లో భాజపా దూకుడు



గెలిచిన పంచాయతీలకు 25 లక్షల నిధుల హామీ ఎంపీ రఘునందన్‌రావు. తెలిపిన శివంపేట మండల భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి వంజరి శ్యామ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 9:మెదక్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాజపా బలం పెంపుపై పార్టీ శ్రేణుల్లో చురుకుదనం స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, భాజపా అభ్యర్థులు గెలిచిన పంచాయతీలకు 25 లక్షల నిధులు మంజూరు చేస్తానని ఎంపీ రఘునందన్‌రావు హామీ ఇచ్చారని శివంపేట మండల భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు వంజరి శ్యామ్ తెలిపారు.ఈ మేరకు ఎంపీ గ్రామాల పర్యటనలో ప్రజలను భాజపా అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, కాలువలు, కమ్యూనిటీ భవనాల వంటి అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించనున్నట్లు వంజరి శ్యామ్ వెల్లడించారు.కేంద్ర నిధులను ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా సమర్థంగా వినియోగిస్తున్నామని, భాజపా అభ్యర్థులు గెలిస్తే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## అభివృద్ధిపై నమ్మకం ఉంచి.. వ్యక్తిత్వాన్ని గమనించి గెలిపించండి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు అభివృద్ధిపై నమ్మకం ఉంచి.. వ్యక్తిత్వాన్ని గమనించి గెలిపించండి తల్లాడ మేజర్ పంచాయతీ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)..తల్లాడ: ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే తల్లాడ మేజర్ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని టీడీపి, మద్దతు తెలిపిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం తల్లాడ, ఎన్టీఆర్ కాలనీలో దాదాపు నూట యాభై మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. తల్లాడ లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, కోతులు, కుక్కలు బెడద వంటి సమస్యలు పరిష్కరించి తల్లాడ మేజర్ పంచాయతీకి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. తల్లాడ మేజర్ పంచాయతీ రిజర్వేషన్ జనరల్ అయినా బీసీ వర్గానికి చెందిన తనకి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారం, టీడీపీ, బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని అభివృద్ధి పై నమ్మకం ఉంచి, వ్యక్తిత్వాన్ని గమనించి తనని సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరాజు, బీఆర్ఎస్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, జి.వి.ఆర్, గుంటుపల్లి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి కస్తూరి రాజు టిడిపి, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వంట్లా వెంకటేశ్వరరావు గారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన చైర్మెన్ మువ్వా

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

సత్తుపల్లి: భీమవరం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు వంట్లా రమేష్ తండ్రి గారు అయిన వంట్లా వెంకటేశ్వరరావు గారు మరణించగా వారి పార్థివ దేహానికి %ు+×ణజ% చైర్మన్ మువ్వా విజయబాబు గారు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.



## జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివస్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు కార్యాలయంలో ఘనంగా విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ పార్టీ సభ్యులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సబ్బండ వర్గాల పోరాటం అమరులు త్యాగం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అయినా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు డిసెంబర్ 09 సందర్భంగా ఘనంగా విజయ్ దివస్ కార్యక్రమం జరుపుకున్నట్లు పార్టీ నాయకులు సభ్యులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ 79వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గౌరవనీయులు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రూపి రెడ్డి సాయి రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ముల్కలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక లింగరాజు చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు సోనియా గాంధీ సేవలనుస్మరించి, ఆమె దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంటెస్టింగ్ కార్పొరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జున్ను ఐలయ్య, జక్కుల రమేష్, ఎండి మీర్ అహ్మద్, బెల్ల, వెంకటయ్య, రామిళ్ళ వెంకటస్వామి, సకినాల భాస్కర్, చీమల కుమార్, జెట్టి శ్రీనివాస్, పసునూరి ప్రశాంత్, వస్కుల లక్ష్మణ్, పుల్లా అనిల్, వస్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

## ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ అభ్యర్థి వీరస్వామి



వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామ బి ఆర్ ఎస్ సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సలిగంజి వీరస్వామి ప్రచారంలో దూసుకుపోతున్నారు మంగళవారం గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరు ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తాను మీకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు



## ములకలగూడెంలో కాంగ్రెస్‌ప్రచారం

### జోరు సర్పంచ్ అభ్యర్థి రాధిక ప్రజాదరణ

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలంలోని ములకలగూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం అందుకుంది. వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రామంలో ప్రచార పర్యటనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, 46వ డివిజన్ కాంటెస్టింగ్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ను ప్రచార ఇన్‌చార్జులుగా ఎమ్మెల్యే నియమించారు.గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి రాధిక%–%లింగరాజు యాదవ్ గారి పక్షాన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలు కత్తెర గుర్తు కు మద్దతు తెలుపాలని నాయకులు కోరారు. అభ్యర్థి గ్రామ అభివృద్ధి, మహిళా శక్తీకరణ, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం కృషి చేస్తారంటూ నాయకులు ప్రజలకు వివరించారు.ప్రచార యాత్రలో గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు భారీగా పాల్గొనడం ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జున్ను ఐలయ్య, జక్కుల రమేష్, ఎండీ మీర్ అ

## మహిళా నాయకత్వంపై ధన్‌బాద్ ప్రజల్లో కొత్త ఆశలు



ధన్‌బాద్ రణక్షేత్రంలో 'ఉంగరం' హోరుప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9 / చుంచుపల్లి : ధన్‌బాద్ గ్రామపంచాయతీ సమరానికి తెరలేచిన నేపథ్యంలో, స్థానిక రాజకీయం సమరోత్సాహంతో ఊపందుకుంది. ఈసారి ఎన్నికల బరిలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీ ఆశీస్సులు పొందిన సర్పంచ్ అభ్యర్థిని గుగులోత్ జ్యోతి (బీకాం) ప్రవేశం గ్రామంలో ప్రధాన చర్చనీయాంశమైంది. ఆమె అభ్యర్థిత్వం పెను మార్పుకు నాంది అవుతుందని స్థానిక రాజకీయ పండితులు భావిస్తున్నారు.గ్రామ ప్రజలందరి దృష్టిని ఆకర్షిస్తున్న జ్యోతి, ధన్‌బాద్ నుండి మహిళా ప్రతినిధిగా పోటీ చేయడం చరిత్రాత్మకంగా నిలుస్తోంది. తన ప్రచార వేదికలపై ఆమె గ్రామాభివృద్ధి, అత్యంత పారదర్శకమైన పాలన, మరియు యువత, మహిళల సాధికారత వంటి అంశాలపై నిశితంగా మాట్లాడుతున్నారు.గ్రామ సమస్యల నైజం నాకు తెలుసు. వాటిని సమూలంగా నిర్మూలించి, ధన్‌బాద్‌ను ఆదర్శవంతమైన పంచాయతీగా మార్చాలనేది నా తపన మరియు నిబద్ధత," అని జ్యోతి గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సమావేశాల్లో స్పష్టం చేశారు. గుర్తుకు ఉధృతమైన మద్దతుగుగులోత్ జ్యోతి పోటీ చేస్తున్న ప్రజాదరణ పొందిన 'ఉంగరం' గుర్తు, ప్రచార రథాలు, గోడ పత్రికలపై సంపూర్ణంగా కనిపిస్తూ గ్రామమంతటా హోరెత్తుతోంది. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణుల నాయకత్వంలో, జ్యోతికి విస్తృతమైన మద్దతు లభిస్తోంది. స్థానిక మహిళలు మరియు యువత ఆమె ప్రచారానికి వెల్లువెత్తుతున్న స్పందన ఇస్తున్నారు.కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ, "ఉజ్వల భవిష్యత్తు కోసం మహిళా నాయకత్వం నిస్సందేహంగా ఒక శుభ పరిణామం," అని తమ అచంచలమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కులమతాలకతీతంగా జ్యోతిని గెలిపించాలని పార్టీ నాయకులు కోరుతున్నారు.గ్రామ తీర్పుపై సర్వత్రా ఉత్కంఠఅభ్యర్థులంతా తమ ప్రచారాలకు పదునుపెడుతున్న వేళ, ధన్‌బాద్ గ్రామపంచాయతీ ఎన్నికలు ఈసారి నువ్వా నేనా అనే రీతిలో మరింత కీలకంగా మారాయి. గుగులోత్ జ్యోతి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆమె మద్దతుదారులు విన్నవిస్తున్నారు. ఈ రణరంగంలో ధన్‌బాద్ ప్రజల నిర్ణయాత్మక తీర్పు ఎవరి వైపు మొగ్గు చూపుతుందోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మల్లన్న ఆలయానికి బహుకరణ.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి తెలంగాణ గ్రామీణ కొమరవెల్లి శాఖ వారు 95,000/- రూపాయల విలువ గల జిరాక్స్ మిషను బహుకరించారు. అనంతరం తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ కొమురవెల్లి ఆలయ క్షేత్రానికి మా బ్యాంకు తరపున బహుకరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవన్ మల్లికార్జున్, ఆలయ కార్య నిర్వహణ అధికారి టాంకశాల వెంకటేష్, ఏవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకుడు చంద్రశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్, ఆర్వో సిబ్బంది కిరణ్, రాజేష్ కొమరవెల్లి మేనేజర్ శాఖ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీధర్,పృథ్వి,మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి సమరానికి సిద్ధం.



అత్యధిక భారీ మెజార్టీతో గెలిచి రుద్రంపూర్‌ను 'ఆదర్శ పంచాయతీ'గా తీర్చిదిద్దే సంకల్పం.ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9/, కొత్తగూడెం:కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో అపూర్వ స్పందన వెల్లువెత్తుతోంది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, అభివృద్ధికి చిరునామాగా నిలిచిన బానోత్ కేస్లీ గెలుపు రుద్రంపూర్ లో తథ్యంగా కనిపిస్తోంది.అభివృద్ధికి పట్టం కట్టండి!రుద్రంపూర్ మట్టిబిడ్డగా, ప్రజల మధ్య పెరిగిన బానోత్ కేస్లీ రాజకీయ ప్రస్థానం 2006లో సర్పంచ్ ఎన్నికతో మొదలైంది. ఆయన వరుసగా రెండుసార్లు సర్పంచ్‌గా, ఆ తర్వాత 2019లో ఎంపీటీసీగా గెలిచి ఉమ్మడి కొత్తగూడెం మండల ఎంపీపీగా పనితీరును రుజువు చేసుకున్నారు.గతంలో సర్పంచ్‌గా ఉన్నప్పుడు రహదారులు, సైడ్ కాలువల నిర్మాణాలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో చెరగని ముద్ర వేశారు. ఎంపీపీగా మండలాలవారీగా రోడ్లు, హ్యాండ్ బోర్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్ల పంపిణీలో సామాజిక న్యాయాన్ని అందించారు. అంగన్వాడి సెంటర్ల నిర్మాణంతో మహిళలు, శిశు సంక్షేమానికి బలమైన పునాది వేశారు. కనీసం పింఛన్లు రాని వృద్ధులకు 200 రూపాయల పింఛన్లు అందించిన సేవా నిరతి ఆమె సొంతం.ప్రజలే నా బలం, అభివృద్ధి నా ఆయుధం!రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డిల ఆశీస్సులతో బానోత్ కేస్లీ మూడవసారి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.ఈ సందర్భంగా కేస్లీ మాట్లాడుతూ, "నేను ఎప్పుడూ రుద్రంపూర్ ప్రజలకు అందుబాటులో ఉండి, నిస్వార్థంగా ప్రజా సేవ చేయాలనే సంకల్పంతోనే మూడోసారి ఈ పోటీలో నిలిచాను. నేను గతంలో చేసిన మంచి పనులే నన్ను గెలిపిస్తాయి. నా అనుభవం రుద్రంపూర్ అభివృద్ధికి కవచకుండలంగా నిలుస్తుంది," అని ఉద్వేగంగా తెలిపారు."బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక భారీ మెజార్టీతో నన్ను గెలిపించండి. నా సుదీర్ఘ పాలనానుభవంతో రుద్రంపూర్ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాను. ఇది కేవలం ఎన్నిక కాదు, రుద్రంపూర్ భవిష్యత్తుకు వేసే ఓటు," అని ఘంటాపథంగా చెప్పారు.



# నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పేద విద్యార్థులకు,ప్రజలకు సాయం .

భాస్కర్ అన్న అంటే తెలియని వ్యక్తులు ఎవరూ లేరు మాటంటే తప్పుడు మడమే ఇప్పుడు.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ): నల్గొండ జిల్లా వ్యాప్తంగా పేద ప్రజల విద్యార్థులకు ప్రజలకు సహాయం చేస్తున్నటువంటి ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ రాజపేట తండాకు గ్రామానికి చెందిన బీసీ నాయకుడికి కొండల్ ముదిరాజ్ కు సర్పంచ్ అభ్యర్థికి సహాయం చేసి మద్దతు ఇవ్వడం జరిగింది.అభివృద్ధి పరంగా గ్రామంలో ఒక గ్రంథాలయం,యువకులకు ఒక (జిమ్)వ్యాయామశాల,గ్రామంలో 3 మంచినీటి వాటర్ ప్లాంట్లు తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామాలలో యువకులు ప్రజాప్రతినిధులు కావాలని,ప్రజలు అభివృద్ధి చెందాలని ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ గారు వివరించారు.గ్రామంలో ప్రజలు భాస్కర్ అన్న గారికి నీరాజనాలు పలికారు.



# మంచి కోసం పోరాటం- అభివృద్ధి కోసం ఆరాటం.

దంతాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గజేంద్రుల మమత నర్సింలు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 9:మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గజేంద్రుల మమత నర్సింలు పోటీలో ఉన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు, హోర్నిశలు కృషి చేస్తానని, అవకాశం కల్పించి ఆశీర్వదించండి. గ్రామ పెద్దలను, యువకులను, అక్క చెల్లెలు,అన్నదమ్ములను,పేరుపేరునా కోరుతున్నారు.



# గ్రామపంచాయితీ ఎన్నికల కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు...

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా %-% అదనపు బలగాల మోహరింపు.పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై కఠిన నిఘా %-% 1141 మందికి బైండోవర్మూడు దశల్లో 869 గ్రామపంచాయతీలలో ఎన్నికలు.1680 మంది పోలీసుల తో బందోబస్తుపోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు నిషేధం...163 (బి.ఎన్.ఎస్.ఎస్) యాక్ట్ అమలు! కేంద్రాల దగ్గర 4 మందికి మించి గుమికూడరాదు.ఓటర్లకు నగదు, మద్యం పంపిణీపై స్పెషల్ విజిలెన్స్ %-% పట్టు బడితే కఠిన చర్యలుశాంతియుత ఎన్నికలకు ప్రజల సహకారం అత్యంత అవసరం అని విజ్ఞప్తి..



# ఒక్క ఛాన్స్ ఇవ్వండి. - సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సుధారాణి.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు రాజకీయ గురువుల ఆశీస్సులతోనే పోటీ. -గెలిపిస్తే రుణం తీర్చుకుంటా. బిఆర్ఎస్ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సుధారాణి.తల్లాడ, మండలం గోపాల పేట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయతోనే రాజకీయంగా అడుగులు వేశానని. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి. తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్, ఆశీస్సులతోనే . గోపాల్ పేట కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ అభ్యర్థి తాళ్ల సుధారాణి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో సుమారు పది లక్షల గ్రాంటును తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని . 70 లక్షల గ్రాంటు తీసుకొచ్చి సుమారు గ్రామంలో అన్ని సిసి రోడ్డులుగా మార్చాము గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు పది తీసుకొచ్చాము ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీర ల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే గోపాలపేట గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ దయ ఉన్నంతవరకు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని .ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు , తదితరులు హాజరయ్యారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్‌పూర్తి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పరిశీలకురాలు కొర్రా లక్ష్మీ సమక్షంలో కార్యక్రమం నిర్వహణ...నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:0914 మండలాల్లో 2870 పోలింగ్ కేంద్రాలకు 7,892 మంది సిబ్బంది కేటాయింపు..పిఓలు 3,444 మంది-ఓపిఓలు 4,448 మంది విధుల కోసం ఎంపిక.స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ సహా పలువురు అధికారులు హాజరు అయ్యారు



# బి.ఆర్.యస్ పార్టీ అభ్యర్థిని

## గెలిపించుకోవాలి:ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంఅన్ని మండల,గ్రామ పంచాయతీలోజరిగే స్తానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.యస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఅనుముల మండలం, మాదారిగూడెం గ్రామ బి.ఆర్.యస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి.చెన్ను సౌజన్య చెన్ను శివచేన్నారెడ్డి ఎమ్మెల్సీ ని మరియు పెద్దలు రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.వారికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో కలిసికట్టుగా ఐకమత్యంతో బిఆర్ఎస్ పార్టీ గెలిపించుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సూచించారు.ఈ కార్యక్రమంలో.సీనియర్ నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు అల్లిపెద్ది రాజు యాదవ్,సుమతి పురుషోత్తం,హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, అనుముల పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి,మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ మున్నా, మదారి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్ము సైదులు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ జానీ, మదారి గూడెం ముస్లిం మైనార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

సర్పంచ్ అభ్యర్థి ఎల్కంటి కవిత వినోద్ కుమార్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 9: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే ఎల్లప్పుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎల్కంటి కవిత వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గ్రామ సర్పంచ్ గా ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అదేవిధంగా మండలంలోని గుండ్లపల్లి గ్రామ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. గ్రామానికి సేవ చేయడమే ప్రధమ రక్షంగా పెట్టుకొని మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటెయ్యండి. గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. బాండ్ పేపర్లో సర్పంచ్ పదవి ఐదు సంవత్సరాలు ముగిసే వరకు పూర్తి చేస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 డిసెంబర్2025

## రంగంబంజర గ్రామపంచాయతీ ఏకగ్రీవం.. -కాంగ్రెస్ కు సర్పంచి, బీఆర్ఎస్ కు ఉపసర్పంచ్..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల సమన్వయంతో పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం.. తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో మాట్లాడుకొని ఓ నిర్ణయానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. కాంగ్రెస్ సర్పంచిగా దేవరపల్లి శ్రీనివాసరావుకు, బీఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచ్ గా బొల్లిగర్ల కృష్ణ పదవిని ఏకగ్రీవం చేసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎనిమిది వార్డులు ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి నాలుగు, బిఆర్ఎస్ పార్టీకి నాలుగు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఏకగ్రీవం అయితే గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉండటంతో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇరు పార్టీల నాయకులు మాట్లాడుకుని ఒప్పందానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాచుపల్లి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ కి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహానీయ నాయకత్వం సోనియా దేనని ఆయన అన్నారు.కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని తెలిపారు.నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ గారికి ఆయురారోగ్యాలు కలగాలని, ఇంకా ప్రజాసేవలో మరెన్నో అడుగులు ముందుకు వేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదనికలెక్టర్




ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు ఈరోజు (డిసెంబర్ 9వ తేది) సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాలంలో ఇతర ప్రదేశాల నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

## అవాలతో ఓటే వజ్రాయుధం చిత్రం వేసిన రామరాజు




గజ్వేల్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్టంలో జరగుతున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఓటు మన జన్మహక్కు అని అందరు ఓటు ఉపయోగించుకోవాలని కోరుతూ... అవాలతో భారీ అద్భుత చిత్రాన్ని రూపొంచారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు.మంగళవారం గజ్వేల్ ఏసీపి నర్సింలు రామకోటి రామరాజు చిత్రించిన చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....భక్తిరత్న జాతీయ అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఆధ్యాత్మికంగా భక్తిని పంచడమే కాకుండా తన కలంతో అద్భుతమైన కళాఖండాలు చిత్రించడం అభినందనీయం అని అన్నారు. ఓటే వజ్రాయుధం అని ఓటు గురించి అవాలతో అద్భుతంగా చిత్రాన్ని చిత్రించడం చిత్రం ద్వారా ప్రపంచానికి ఒక మంచి సందేశం ఇవ్వడం రామకోటి రామరాజు సొంతం అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాథమిక హక్కు అన్నారు. ధన బలానికి లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. భారత పౌరులందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఒక్క ఓటుతో కొందరి తలరాతను మార్చవచ్చున్నారు. గత 30 సంవత్సరాలనుండి ఎన్నో రకాల చిత్రాలను ఎన్నో చిత్రించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. భగవంతుని చిత్రాలు, స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు, దేశ రాజకీయ నాయకుల చిత్రాలు చిత్రించడం అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఎలగందులు లక్ష్మీనారాయణ ఆశ్రమంలో 41వ డివిజన్ కార్పోరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ అద్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఆశ్రమంలో వృద్దుల చేత కేక్ కటింగ్ చేసి,పండ్లు పంపిణి చేశారు.అనంతరం పత్రిక సమావేశంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ మాట్లాడుతు...తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత తల్లి సొనియా గాంధీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీని వాళ్ళు గుండెల్లో పెట్టుకుంటారు.60 ఏళ్ల తెలంగాణ కలను నిజం చేసిన దేవత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మంతెన సునీత,వనం వేణు,మదాసి రాములు,కలకొట్ల సుందర్,నేరెళ్ల సురేష్,పోలేపాక యాదగిరి,ఈదుల రమేష్,మహమ్మద్ సల్లవుద్దిన్,కలకోట్ల బెనర్జి,వేల్పుగొండ హరినాథ్,వేల్పుగొండ రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.



## సోనియాగాంధీ 79వ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం లో వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రూపి రెడ్డి సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 79వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసిన ముల్కల గూడెం,కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్ధి దోమల రాధిక లింగరాజు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్,వస్కుల శంకర్,46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జున్ను ఐలయ్య,జక్కుల రమేష్,ఎండి మీర్ అహ్మద్,బెల్ల వెంకటయ్య,రామిళ్ళ వెంకటస్వామి,సకినాల భాస్కర్,చీమల కుమార్,జెట్టి శ్రీనివాస్,పసునూరి ప్రశాంత్,వస్కుల లక్ష్మణ్,పుల్లా అనిల్,వస్కుల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వివక్షతకు గురైన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపిన కేసీఆర్

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్తెలంగాణ రాష్ట్ర విజయ్ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమైక్య పాలకుల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్షతో దిగివచ్చిన నాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రోజే విజయ్ దివస్ అని, దీనికి గుర్తుగానే ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న చేపడుతున్న విజయ్ దివస్ కార్యక్రమం అన్నారు. నాటి పాలకుల అడుగడుగునా వివక్షతకు గురైన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపిన నాయకుడు కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు నేల చిరు చాపల పంపిణీ



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ రామన్నపేటలోని డాక్టర్.ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు సెంటర్ నెంబర్ 2114074 మరియు 2114161 గల అంగన్వాడి టీచర్లైన సుభాషిని,జ్యోత్స్న లకు సెంటర్కు ఒకటి చొప్పున రెండు చిరు చాపలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా మేనేజ్ ట్రష్టి.డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ....గతంలో కొన్ని అంగన్వాడీ కేంద్రంలో సీలింగ్ ఫ్యాన్,పిల్లలకు పలకలు బలపాలు,కొన్ని మహనీయుల జయంతి ల సందర్భంగా పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగినది.అలాగే కొన్ని సెంటర్లలో దంత మరియు జనరల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపించడం జరిగినది.ఈ సెంటర్లో టీచర్లు మా దృష్టికి తీసుకొని రాగా అలాగే చిన్నపిల్లలు చలికాలంలో బండలపై చల్లగా ఉంటుంది అని ఉద్దేశంతో అలాగే పిల్లలు కింద చేతులు పెట్టి నోట్లో వేలు చేతులు పెట్టుకోవడం వలన వివిధ రకాల జబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని ఉద్దేశంతో ఈ చాపలు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ప్రభుత్వం వారికి విన్నపం ఏమనగా ప్రతి సెంటర్కు ఇలాగే చిరు చాపల పంపిణీ,వాటర్ ఫిల్టర్ పంపిణీ,పిల్లలకు ఎండాకాలంలో ఉబ్బరింపు లేకుండా సీలింగ్ ఫ్యాన్ మరియు చిన్నపిల్లల కూర్చోవడానికి వీలుగా కుర్చీలు ఏర్పాటుచేసినచో పిల్లలు ఆరోగ్యంగా మరియు సమృద్ధిగా ఉంటారని అభిప్రాయపడ్డారు.దీని ప్రభుత్వం వారు ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రభుత్వం వారు గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ శ్రద్ధ తీసుకొని పిల్లలకు పౌష్టికమైన ఆహారము అందజేసిన కానీ అది సరిగా పిల్లలకు అందుతుందో లేదో చూడవలసిన అవసరం కూడా పంపిణీ చేయడానికి కంటే ఎక్కువ అవసరమని అభిప్రాయపడ్డారు.వీలైతే అవకాశం ఉన్నచో మాలాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకొని ముందుకు సాగవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.నేటి బాలలే రేపు కాబోయే బావి భారత పౌరులు కావున వారికి ప్రతి దిచిన్నతనం నుండే విజ్ఞానం పెంపొందించడంలో భాగంగా మహనీయుల జయంతిని వర్ధంతిని ఏర్పాటు చేసేటట్లుగా అంగన్వాడి సెంటర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు,లేకుంటే కొన్ని తరాల తర్వాత మహనీయుల పేర్లు,రాజకీయ నాయకుల పేర్లు చిత్రాలు కనుమరుగయ్యే అవకాశం ఉందని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు సంతోషం వ్యక్తపరిచారు అలాగే అతిథిగా విచ్చేసిన జక్కుల విజయకుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్,మెంబర్స్ రామ శ్రీనివాస్,శైలజ అంగన్వాడి సెంటర్ ఆయాలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలించిన



తెలంగాణ తల్లి శ్రీమతి సోనియమ్మ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి తెలంగాణ తల్లిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారుయూపీఏ చైర్ పర్సన్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలల్లో పాల్గొని సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చి నాలుగున్నర కోట్ల ప్రజల కలను సహకారం చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారు అని కొనియాడారు, సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని అన్నారు, ఇది రాష్ట్ర ప్రజల పండుగని కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, అధికారం కోల్పోయినా బిఆర్ఎస్ వారికి ఏమాత్రం అహంకారం తగ్గలేదని, ఇప్పటికైనా పగటికలలు కనడం మానుకోవాలని హితవు పలికారు, బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్ల దోపిడీ జరిగిందని, ఇక ఆపార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు, సీఎం రేవంత్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు, నియోజకవర్గంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతున్న తీరు కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, సలోద్దిన్ ఆయుబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామ, పట్టణ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీలత, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మినీమిద్దెల హసీన, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు కొయ్యాడి సంపత్, బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, నాడెం నాగేశ్వర్లు, గండి గిరి, రామగొని సుధాకర్, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 21వ వార్డు అధ్యక్షులు కొంకిస అరుణ, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, కీసరి వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, నాడెం ప్రదీప్ కన్నా, యూత్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి దేశి సాయి పటేల్, కొలువుల నరేష్, బానోతు సంతోష్, భానోతు జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



.-ఆకుల సతీష్కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 (ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిట్రక్షన్ రోడ్డుకోసం ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని వాడకంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో వాణి రెడ్డికి ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్అంతే కాకుండా బాచుపల్లి నందు ప్రభుత్వ భూములలొ బిల్డింగ్ అక్రమ నిర్మాణాలు పై సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని రక్షించే ప్రజా అవసరాలకు వినియోగించాలని ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ..... అక్రమంగా ఆక్రమించుకొని 2023లో ఎమ్మెల్యే సహకారంతో రోడ్డుగా చూపించుకొని అనుమతులు తెచ్చుకొని, అక్రమ నిర్మాణం చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిలో నుంచి దర్జాగా రోడ్డు వేసుకొని ప్రభుత్వ భూమి అనే బోర్డు పీకి వేయడమే కాకుండా సెప్టెంబర్ లో రెవెన్యూ అధికారులు రోడ్డును ట్రెంచ్ కొట్టిన మళ్లీ పూడ్చుకొని దర్జాగా రోడ్డుగా వాడుకోవడం కాకుండా పూల మొక్కలతో గార్డెన్ చేసుకోవడంపై తక్షణమే ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని రోడ్డు వేసుకున్న స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేయాలని, ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. బాచుపల్లి లో నందు ప్రభుత్వ భూములులో దాదాపు నాలుగు ఎకరాలు ఆక్రమణ,అక్రమ నిర్మాణాలపై సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమి ఆక్రమణల నుంచి కాపాడి స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసి రక్షించడమే కాకుండా ప్రజా అవసరాలకు కేటాయించాలని బాచుపల్లి ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేసారు. ఇస్తానుసారం ప్రభుత్వ భూముల కబ్జాలు ప్రస్తుత ఎమ్మార్వో అయిన కట్టడి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవిత రెడ్డి, ప్రసాద్, అరుణ్ రావు, మాధవరావు, పాండు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆత్మగౌరవంగెలిచినరోజు.

## బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య మంగళవారం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి,ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు.కేసీఆర్ ఉక్కు సంకల్పం ముందు కేంద్రం తలొగ్గి,తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన రోజు. ఆనాడు సమైక్య ఆంధ్ర నాయకులు తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. ఎక్కడ మాట్లాడినా వెనుకబడ్డ ప్రాంతం అనేవారు అలాంటి ఆస్తిత్వమే లేని పరిస్థితుల నుండి సగర్వంగా నాది తెలంగాణ అని చెప్పుకునే స్థాయికి వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ ఈరోజు తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన రోజు ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి అలాగే, అంబేద్కర్ గారి విగ్రహానికి, పూలమాల నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ పట్టణ జనరల్ సెక్రెటరీ విజయకుమార్ బెల్లంపల్లి యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్,సీనియర్ నాయకులు సుందర్ రావు.మైనార్టీ అధ్యక్షుడు, అలి,కలిం,ఖలీల్,హనీఫ్,కంపెల్లి రాజం, మధ్యల గోపి, గద్దల ధర్మేందర్, బెడ్డల మహేందర్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం లో ఇంటింటా ప్రచారం.. ప్రజల్లో కన్నం అలిమ చిరంజీవి లకు మారుమోగిన మద్దతు.



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి అభివృద్ధి సేవలే తన లక్ష్యం%ా% ఉంగారం గుర్తు విజయం దిశగా అడుగులు బలంగా.లక్ష్మీపురంసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కన్నం అలిమ చిరంజీవి ప్రచారం లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కన్నం ఆలిమ ఉంగారం గుర్తుకు భారీ మద్దతు పొందుతున్నారు. ప్రజల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం లక్ష్యంగా తీసుకొని ఆయన ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు వినడం, పరిష్కారాలు చెప్పడం, అభివృద్ధి అజెండాను వివరించడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రచార సందర్భంగా అలిమ మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామంలోని ప్రతి వాడకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి చేరేలా కృషి చేస్తాను. శుద్ధి నీరు, మంచి రోడ్లు, అభివృద్ధి, వీధి లైట్లు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల నా ప్రాధాన్యం. మీ ఒక్కో ఓటు మా గ్రామానికి దిశా నిర్దేశం అవుతుంది. ఉంగారం గుర్తుకు ఓటేసి నన్ను సర్పంచ్‌గా గెలిపించండి అని ప్రజలను కోరారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ లక్ష్మీపురం గతంలో గ్రామానికి చేసిన సేవలు, అందరితో కలిసిపోయే స్వభావం, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే తీరు తమకు నమ్మకాన్ని ఇస్తున్నాయని తెలిపారు. యువకులు ప్రచార యాత్రలో నినాదాలు చేస్తూ ప్రజల్లో అద్భుతమైన ఉత్సాహాన్ని నింపారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, అలిమ చిరంజీవి తమ గ్రామానికి అవసరమైన నాయకుడని అభిప్రాయపడ్డారు. లక్ష్మీపురం గ్రామంలోని ప్రతి వీధిలో అభ్యర్థి ప్రచారానికి ప్రజలు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు.



# వార్డ్ మెంబర్ గా కర్నాటి వాణిగిరిబాబు ఏకగ్రీవం

ప్రజా గొంతుక న్యూస్'(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామ పంచాయతీ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్నాటి వాణి గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నుకైన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేసినకుంట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ.అదేవిదంగా నా యొక్క ఏకగ్రీవానికి సహకరించిన వార్డు ప్రజలకు, నాయకులకు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కు,పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఏకగ్రీవంగా ఎన్నికైన కర్ణాటి వాణిగిరిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.





# తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన తెలంగాణ తల్లి సోని అమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు భాగంగా బిఆర్ఎస్ బిజెపి పార్టీల దిష్టి తగలకుంట గుమ్మడికాయతో 79 సార్లు దిష్టి తీసినారు.అనంతరం భారీ కేకును కట్ చేసి పేద ప్రజలకు పంచి పండ్లు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్,మాగంటి శివ,సోలా విజయ్ కుమార్ భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు.



# గణేష్ మండప కూల్చివేత సమస్యను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ గుడెన్మెట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గల గణేష్ మండపాన్ని గత శనివారం మధ్యాహ్నం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికారులు కూల్చి వేశారు. ఈ విషయాన్ని మండప నిర్వాహకులు, బస్తీ వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం గుడెన్మెట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గణేష్ మండప కూల్చివేత విషయాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, ఎస్ . శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష్ణ, జి .యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు ప్రచారం మాదారం పంచాయతీనిఅభివృద్ధిలోకితీసుకెళ్తా సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూరు మండలం సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మణ్ పంచాయతీలోని గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో ఓటర్ మహాశయులకి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు, హోర్నిశలు కృషి చేస్తానని, అవకాశం కల్పించాలని . గ్రామ పెద్దలను, యువకులను, మహిళలకు వివరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ డిసిసి ఉపాధ్యాయులు సూరం రవీందర్ రెడ్డి తో కలిసి పంచాయతీని మరింత అభివృద్ధిలోకి ముందుకు తీసుకెళ్తానని మీయొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తే మీకు 24 గంటలు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 డిసెంబర్2025

# బి.ఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేసే వరకు పోరాటాలు చేస్తాం



ఎంసిపిఐ(యు) రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:పోరాట వీరుల చరిత్రను మరిస్తే ఏ ప్రభుత్వం అయినా కాలగర్భంలో కలుస్తుంది అని ఇదివరకు ఆ సందర్భాలు ఉన్నాయని ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశాలి భవన్ లో ఎంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వరికుప్పల వెంకన్న అధ్యక్షతన మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది .వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి  చరిత్రను భావితరాలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని, సూర్యాపేట జిల్లా కు బి.యన్ పేరు పెట్టాలని, హైదరాబాద్ బిఎన్ విగ్రహం పెట్టాలని, బి.ఎన్ పేరుతో 5 ఎకరాలలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని చరిత్ర పాఠ్యాంశాలలో బి.ఎన్ చరిత్రను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరిపిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూనాడు నిజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలనకు జరిగిన మహోత్తర పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయుధం చేతపట్టి పోరాటం చేసి వెట్టిచాకిరి నిర్మూలనతో పాటు దున్నేవానికి భూమి పంచి గ్రామ స్వరాజ్యాల పాలనకు దారులు వేశారని వాయిదా పోరాట చరిత్ర బి ఎన్  చరిత్ర ఒకటేనని కొనియాడారు. ఆయన ను ఈ పోరాటాల గడ్డమీద రించకుండా ఏ చరిత్ర లేదని అన్నారు. అలాంటి చరిత్ర గలిగిన గొప్ప ప్రజా యోధున్ని నాటి నుండి పాలకవర్గాలు విస్మరిస్తూ వస్తున్నాయని ఆరోపించారు. గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బి ఎన్ గారి గురించి వారి చరిత్ర గురించి చేసింది లేక ఈనాడు తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడిందని అన్నారు. అలాగే ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బిఎన్ గడ్డమీద బి ఎన్ చరిత్రను కనుమరుగు చేసే దిశగా ఎస్ఆర్ఎస్పీకి బీఎన్  పేరు పెట్టకుండా దామోదర్ రెడ్డి పేరు పెట్టడం కాంగ్రెస్ పార్టీ కుట్రబుద్ధితమైన విధానమేనని ఆరోపించారు. చరిత్రలో ప్రజల మదిలో బి ఎన్  ఉంటే చట్టబద్ధంగా లేకుండా చేయడమే ఈ ప్రభుత్వాల విధానాలని ఆరోపించారు. ఎస్సారెస్పీ రెండవ దశకు బి.ఎన్ పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై విగ్రహం పెట్టాలని అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడితే నిమ్మకు నీరు పట్టినట్లు వ్యవహరిస్తుందని, చరిత్రను కనుమరుగు చేసే దిశగా ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు. ఇదే జరిగితే ప్రజలు విస్మరిస్తే ప్రభుత్వం యొక్క చరిత్ర కనుమరుగవుతుంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేధావులు రాజకీయ పక్షాలు శ్రేయోభిలాషుల మైండ్ మేరకు ప్రభుత్వం బి ఎన్ స్మార్త స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ నాడు దొరల పాల నలో విముక్తి కోసం తుపాకీ పట్టింది బి ఎన్ ఎ అని ఆ తరువాత ప్రజల హక్కుల కోసం చట్టసభలలో మైక్ పట్టింది బి ఎన్ ఎ అని గుర్తు చేశారు. ప్రభుత్వాలకు అన్ని తెలిసి కూడా కమ్యూనిస్టు యోధుల పట్ల నిర్లక్ష్యం వాయించడం తగదని అన్నారు. ఈ పోరాటం మట్టి వాసన యావత్తు ప్రపంచ ఉద్యమాలను ఆకర్షించిందని దాని చరిత్రలో బి ఎన్ గారు ఉన్నారని ఆయన లేని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర లేదని ఆయన విస్మరిస్తే ప్రజల చరిత్రను విస్మరించినట్లు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా  బీ ఎన్  చరిత్రను బావి తరాలకు భావితరాలకు అందించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని అందువలన ప్రభుత్వ ప్రతిష్టత పెరుగుతుందని లేనియెడల చరిత్రను స్మరిస్తే ప్రజలు పతనం చేస్తారని అన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ బీఎన్ గారి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలు బలపడనున్నాయని అందుకు వామపక్ష కమ్యూనిస్టు పార్టీలతో పాటు అనేక సామాజిక శక్తులు మేధావులు జర్నలిస్టులు ఏకమవుతున్నారని అది బలపడకముందే ప్రభుత్వం బీఎన్ స్మృతి చిహ్నాలను ఏర్పాటుచేసి తన గౌరవాన్ని కాపాడుకోవాలని ఎడల ప్రజల ఆగ్రహాన్ని సావిచూడవలసి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ సిపిఐ నాయకులు దంతాల రాంబాబు మాస్ లైన్ నాయకులు గొడ్డలి నరసయ్య, సీనియర్ జర్నలిస్టు దేగల జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు. వై వెంకటేశ్వర్లు, అడ్వకేట్ అయోధ్య, తెలంగాణ మహాసభ నాయకులు వెంకట్ యాదవ్, బయ్య మల్లికార్జున్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బుద్ధ సత్యనారాయణ, బూర రాములు, చినపంగి నరసయ్య, ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్, ఎలుగురి రమేష్, బచ్చుకోటయ్య, మోరపాక ఉగ్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నేపథ్యంలో చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు మందమారి. సీఐ శశిధర్ రెడ్డి.





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, మందమర్రి సర్కిల్ పరిధిలో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో, సర్కిల్‌లోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట్ %ఓ% దేవాపూర్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ కలిసి మొత్తం 50 మంది పోలీస్ సిబ్బంది తో కలిసి కవాతు నిర్వహించారు డిసెంబర్ 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, మందమర్రి సర్కిల్ పరిధిలోని చిర్రకుంట,పులిమడుగు, గుడిపెల్లి వెంకటాపూర్ గ్రామాలలో ఈ ఫ్లాగ్ మార్చ్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, పూర్తి స్వేచ్ఛతో, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ అందరితో కలిసి కట్టుబడి ఉంది" అని భరోసా ఇచ్చారు.ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన వారికి చట్టరీత్యా చర్యలు తప్పవని . ఓటర్లపై ఒత్తిడి, అశాంతి సృష్టించే చర్యలు లేదా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు పంపిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, ప్రజలు సహకరించి ఈ ప్రజాస్వామ్య ప్రక్రియను సఫలీకృతం చేయాలని ఆయన కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో మందమర్రి సర్కిల్ ఎస్సైలు సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేయడం పైళ్ల కే చెల్లుతుంది



ఉద్యమ చరిత్ర తెలియని పైళ్ల మాజీ ఎమ్మెల్యే పైళ్ళ పై ధ్వజమెత్తిన గంగదారి రాములువలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధిమాజీ ఎమ్మెల్యే పైళ్లది నమ్మించి మోసం చేసే నైజమని జిల్లా సీనియర్ బీఆర్ ఎస్ నాయకుడు, మాజీ ఆత్మ చైర్మెన్ గంగధారి రాములు పేర్కొ న్నారు. మంగళవారం ఆయన వలిగొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియని వ్యక్తికి కార్యకర్తల బాగోగులు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. పదేళ్ల ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పదేళ్ల పాటు పైళ్ల రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ నియోజకవర్గంలో కనీసం వెయ్యి మంది కార్యకర్తల్ని కూడా గుర్తించలేని అసమర్థత రాజకీయాలకు కేరాఫ్ పైళ్ల రెడ్డి అని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల్ని, నాయకులను చాలా మందిని అణచివేసే విధంగా ఆయన రాజకీయాలు సాగుతున్నాయని ఆరోపించారు. పైళ్ల శేఖర్ రెడ్డి కపట రాజకీయాలకు బలైన, బలవుతున్న వారు ఎంతో మంది బయటకు చెప్పుకోలేక అంతర్మథనంలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం కోల్పోగానే, ఎమ్మెల్యేగా ఓడిపోగానే పదవి దాహంతో కాంగ్రెస్ తరఫున ఎంపీ సీటు అభ్యర్థిత్వం కోసం ఢిల్లీకి వెళ్లి ప్రయత్నాలు చేయడం ద్వారా ఉద్యమ కాలం నుంచి పార్టీని అంటిపెట్టుకొని రేయనక పగలనక కష్ట నష్టాలోర్చి పని చేస్తున్న వారికి ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు. ఆపద కోరి కలిసేందుకు వెళ్తే వారిని గుర్తుపట్టనట్లు నటించే తత్వం ఆయన సొంతమని విమర్శించారు. అన్నీతానై అన్నట్లు వ్యవహరించి ప్రజలు, కార్యకర్తలు, నాయకుల మధ్య సంబంధాలు లేకుండా చేయడమే గాకుండా నియోజకవర్గంలో పరువు లేని రాజకీయాలకు తెరలేపారని అందుకే ఓటమిపాలయ్యారని ఆరోపించారు. గతంలో తాను కూడా పైళ్ల చేతిలో మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీపరంగా వలిగొండ సర్పంచ్ పదవికి తన భార్యను అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి కూడా ప్రచారానికి రాకపోగా ఆయన సోదరుడి ద్వారా బరిలో నిలిచిన ప్రత్యర్థి అభ్యర్థికి లోపాయకారి మద్దతు పలికి తన భార్య ఓటమికి కారణమయ్యారని, ఆర్థికంగా నష్టపరిచారని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలోనూ హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. ఇలా బలమైన హామీలు ఇస్తూ.. విస్మరిస్తూ ..అప్పట్లో చివరికి పవర్. లేని'ఆత్మ' చైర్మన్ పదవిని కట్టబెట్టారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తాజా ఎన్నికల్లో భాగంగా, పట్టణ అధ్యక్షుని ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, వలిగొండ సర్పంచ్ అభ్యర్థిత్వం ఫై చర్చ జరిగిందని గతంలోనే మోసపోయినందున మాజీ ఎమ్మెల్యే పైళ్ల స్వయంగా సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించినట్లయితే పోటీపై తన అభిప్రాయం చెప్తానని వెల్లడించడం జరిగిందన్నారు కానీ సమాచారం లేకుండా లోపాయికారి ఒప్పందం ద్వారా అభ్యర్థిని ఎంపిక చేశారు అని ఆరోపించారు. తనకు ఉద్దేశ్యం లేదని తనతో పాటు వారెందరో పైళ్ల మోసాలకు బలయ్యారని అన్నారు కాకపోతే తానుబహిరంగంగా పైళ్ల పైతప్పుడు రాజకీయ పోకడలని ఎండ గడుతున్నానని అన్నారు తనలాగే మోసపోయిన బాధిత నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చాలామంది ఉన్నారని బయటకి చెప్పుకోలేక గత్యంతరం లేక మదన పడుతున్నారని అన్నారు పైళ్ల స్వార్థపూరిత రాజకీయాలతో విసుగుచెందిపార్టీ సభ్యత్వానికిరాజీనామా చేసినట్లు రాములు ప్రకటించారు త్వరలో తన రాజకీయ భవిష్యత్తును ప్రకటిస్తానని పేర్కొన్నారు..



# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

## పద్మశాలి, బీసీ బిడ్డల ను గెలిపించుకుందాం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్స్ గా సర్పంచులుగా పోటీ చేస్తున్న మన పద్మశాలి బీసీ బిడ్డలని గెలిపించే విధంగా రాష్ట్రంలోని పద్మశాలీయులు బీసీ సోదరులు కృషి చేసి అత్యధిక స్థానాలు గెలిపించి మన బీసీల సత్తా రాష్ట్రవ్యాప్తంగా చాటాలని జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ వివిధ బీసీ సంఘాల సమావేశం రాష్ట్రంలోని పద్మశాలీయులను, బీసీ సామాజిక వర్గాల నాయకులకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఆధిపత్య కులాలకు అడ్డుకట్ట వేయాలంటే బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పునాదిలాగా భావించి మన ఐక్యత మన ఆత్మ గౌరవం తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో మన ఓటు మన పద్మశాలి బీసీల నాయకులకే వేద్దాం. ఓటు మనదే అధికారం కూడా మనదే కావాలి. మన పద్మశాలి, బీసీ నాయకులను గెలిపించుకునే బాధ్యత కూడా మనదే అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీల రాజ్యాధికారం కొరకు పోరాడదాం పోరాడదాం అని, బీసీల ఐక్యత వర్థిల్లాలి అని పెద్దపెట్టున నినాదాలు చేసినారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు ఏ రాజేశం, సిహెచ్ రామస్వామి, జే నారాయణ , రాందాస్ , అశోక్ వేముల , డి లక్ష్మీనారాయణ , సత్యనారాయణ ,బొద్దున బాపురావు ,బాపు , పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ

## ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మ దిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, సోనియా గాంధీ గారి 79వ జన్మదినాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎందరో విద్యార్థులు, ప్రజలు అమరులైన దానికి చలించిన ఆనాటి యుపిఏ చైర్పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుఖం చేసి, అఖిల పక్ష పార్టీలను ఒప్పించి తెలంగాణ ఇచ్చిన తల్లిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సోనియమ్మ ఆశీస్సులతో 2023లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలనను అందిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, మెట్ల సుధాకర్, యాకుబ్ అలీ,చేకల శ్రీను,పుల్లూరి కళ్యాణ్,ఉప్పులు సురేష్,గోపతి బానేష్, బత్తుల వేణు,యూత్ కాంగ్రెస్ రామకృష్ణ,రామ్ సాయి, గోళ్ల మల్లేష్,సరేష్, బత్తుల శ్రీను, నక్క శ్రీను,కనుకుట్ల కనకయ్య, బాలు,భైర మల్లేష్,డిష్ మల్లేష్ మహిళా నాయకురాళ్లు పుష్ప,దీప, శారదా, రాజేశ్వరి, సృజన తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి



ఏడుమేకల అశోక్ వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి గుర్నాథ్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం ఓ సైనికుడిలా పనిచేస్తానని ఒక అవకాశం ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు యువతి యువకులు, విద్యావంతులు చేతి వృత్తిదారులు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏదు మేకల అశోక్ ఓటర్లను కోరారు. మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా ఒక అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాబట్టి కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# ఆశీర్వదించి ఓటెయ్యండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

భారీ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేసిన సర్పంచ్ అభ్యర్థి వృద్ధివలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి నా పైౖ నమ్మకంతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని గోపరాజు పల్లిగ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సరిగంజ వృద్ధి అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు అలాగే భారీ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చా కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గాజుల అంజనేయులు కీసర్ల మహేందర్ రెడ్డి పులగుర్ల నరసింహారెడ్డి మేడి కుమార్ జిల్లా నరేందర్ పాలకుర్ల మల్లేశం నీలం నరేష్ పాలకుర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఆశీర్వదించి ఓటెయ్యండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల పద్మ మోహన్ రెడ్డివలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి నాపై నమ్మకంతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని పైల్వాన్ పురం గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల పద్మమోహన్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## సలిగంజి పృధ్వి గెలుపు ఖాయం



గాజుల ఆంజనేయులు వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు ఖాయం అని సిపిఎం మండల నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు ఆయన మంగళవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని తిరుగుతూ ఓటర్లను కలుస్తూ యువకుడు విద్యావంతుడుసిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సలిగంజి పృద్వి కి ఒక అవకాశం ఇచ్చి గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీసుకువద్దామని కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు

## మీ ఇంటి పెద్ద కొడుకుగా ఆశీర్వదిస్తూ గెలిపించండి



ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక్క అవకాశం ఇవ్వండి ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తా. సర్పంచ్ అభ్యర్థి చంద్ర భూపాల్ రావు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చంద్ర భూపాల్ రావును ఆదరించి మీ ఇంటి పెద్ద కొడుకుగా ఆశీర్వదిస్తూ ఒక్క అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తు మీద ఓటు వేసి నన్ను సర్పంచిగా గెలిపించాలని కోరినారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్దే నా ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మిమ్మల్ని వేడుకుంటున్నాని అన్నారు.ప్రతి ఇంటి నుంచి నన్ను మీరు ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.గతం కంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.తమ అమూల్య మైన ఓటు ఉంగరం గుర్తు మీద వేసి నన్ను గెలిపించాలని కోరారు.మీ యొక్క ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.



## అశోక్ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులను అభినందించినఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజున ఇటీవల మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో తమ అద్భుత ప్రతిభతో మొత్తం 6 బంగారు, 5 వెండి, 4 కాంస్య పతకాలు సాధించిన అశోక్ మెమోరియల్ ఛాణక్య హై స్కూల్ విద్యార్థులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. మాస్టర్ ఉదయ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలు విద్యతోపాటు ఆత్మరక్షణ వంటి కళలలో ప్రావీణ్యం పొందినప్పుడు చదువుతోపాటు శారీరకంగా, మానసికంగా స్థైర్యంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణలో ఉన్న విద్యార్థులు ఈ విజయాలు సాధించడం విశేషం అని ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభిందించారు.

## జాగృతి కవిత చెల్లని రూపాయి అన్న బీఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా పర్యటించిన కవిత కనీస అవగాహన లేకుండా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం చింతల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పత్రికా ప్రకటన ద్వారా కవిత పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీకి నీవు శని లాగా దాపురించావని, 2014 లో ఎంపీ గా గెలిచిన నీవు 2019 లో నిజామాబాద్ లో%ఎ%ఓడిపోయి చెల్లని రూపాయిగా మిగిలిపోయావని, అయినా కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని, అయినా మేము తెలంగాణ జాతిపిత కేసీఆర్ బిడ్డగా మిమ్మల్ని గౌరవించామని,గత 10 సంవత్సరాలుగా కెసిఆర్ దేశానికి ఆదర్శంగా తెలంగాణ తీర్చిదిద్దిన విషయం గుర్తుకు లేదా...?జనం బాటలో జనం లేక విలవిలలాడుతూ మతిభ్రమించి తిరుగుతున్నావని,పరికి చెరువుపై నీవు చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవం. ఒక జిల్లా మంత్రి లాగా తిరుగుతున్న నీవు ఎవరి పక్షాన పని చేస్తున్నావనేది ప్రజలకు అర్థమవుతూనే ఉందన్నారు.రేవంత్ రెడ్డి బంధువు బి.ఎన్.రెడ్డి తో నీ భర్త అనిల్ 2500 కోట్ల స్కామ్ చేసింది గుర్తుకు వస్తలేదా అన్నారు.లిక్కర్ స్కామ్ లో దొరికిపోయి తెలంగాణ మహిళలను కూడా అవమాన పరిచావని,క్యూ న్యూస్ ఆఫీసు పై దాడులు చేస్తే ఇప్పటి వరకు నీపై చర్యలు లేవని,రాజీనామా చేసి నాలుగు నెలలైనా మీ ఎమ్మెల్సీ పదవిని ఎందుకు ఆమోదించడంలేదు అని దుయ్యబట్టారు.ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కెసిఆర్ కూతురు అని కూడా చూడమనిసీఎం రేవంత్ రెడ్డినా...? కవితనా...? ఆయన మాట్లాడిందే, ఈమె మాట్లాడుతుందన్నారు.గతంలో కుత్బుల్లాపూర్ పర్యటనకు వచ్చిన నీవు కేంద్రంతో కొట్లాడయినా జగద్గిరిగుట్టలో బస్సు డిపో కట్టిస్తా అన్నావని,,ఏమైంది నీ మాట అని అన్నారు.అడికోర్ పెట్టుబడులపై మాట్లాడండి. రేవంత్ రెడ్డి, మీరు డైరెక్టర్లుగా ఉన్న ఈ కంపెనీలో పెట్టుబడులపై ముందు మాట్లాడండి.రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లలో పోటీ చేసి 200కు పైగా మళ్లీ గ్రేటర్ ఇలాకాలో జెండా ఎగరవేస్తాం. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని తెలియజేసారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, ఇస్మాయిల్, శివా నాయక్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లగిరి సర్పంచ్ అభ్యర్థి మహేందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి జరిగిన పోటీలో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేసిన విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు అయిన బీఆర్ఎస్, బీజేపీ మరియు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ఈ మూడు పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా గ్రామాభివృద్ధి దృష్ట్యా స్వతంత్ర అభ్యర్థి రిక్కల మహేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.గ్రామ ప్రజల అభిప్రాయం మరియు అభివృద్ధిని ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుని, ఇతర ఇద్దరు అభ్యర్థులు కందకట్ల పద్మారెడ్డి మరియు రిక్కల సత్తి రెడ్డి కూడా పోటీ నుండి వైదొలిగి,ఏకగ్రీవంగా రిక్కల మహేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ నిర్ణయంతో ఏల్లగిరి గ్రామం అభివృద్ధి దిశగా ఒక బలమైన అడుగు వేసింది. రాజకీయ పార్టీలకు అతీతంగా, గ్రామ ప్రయోజనం కోసం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబిస్తుంది.సర్పంచ్ అభ్యర్థి రిక్కల మహేందర్ రెడ్డి స్వచ్ఛమైన పాలన,పారదర్శకత, గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే సంకల్పంతో ఆయనకు విస్తృత మద్దతు లభిస్తోంది.ఏల్లగిరి గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## నూతన సర్పంచ్ గంజి వనజ కృష్ణ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి వనజ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారి నివాసంలో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించిన చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్,ఎల్లంబావి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు వినుకొండ విజయ్ చారి



## ఒక్క అవకాశం ఇవ్వండి వంద సంవత్సరాలు గుర్తుండేపనులుచేస్తా

కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించండి.సర్పంచ్ అభ్యర్థి చిట్టెల లక్ష్మీ.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్టెల లక్ష్మీ గ్రామ పెద్దల సహకారంతో స్థానిక ఎన్నికల బరిలో పోటీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఇంటి ఇంటికి తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఓటర్లతో మీకు ఎన్నిడబ్బులు ఇచ్చిన ఒక్కరోజులో ఖర్చు అవుతాయి నేను వంద రూపాయలు పంచకపోయినా మీకు వంద సంవత్సరాలు గుర్తుండే విధంగా గ్రామ పాలనలో అభివ ృద్ధిని అందిస్తానని హామీ ఇచ్చారు.మన పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయి.నేటి వరకు త్రాగునీటి కోసం అవస్థలుపడుతున్నారు.కొన్ని కాలనీలలో సరైన రోడ్లు,డ్రైనేజీలు లేవు,అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మన గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తు మీద వేసి ఆశీర్వధించాలని అన్నారు.మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని మీ ప్రతీ సమస్యకు ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.నా అండ దండ మీరే మీకు సేవా చేసే భాగ్యం నాకు కలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు.



## ఘనంగా యుపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్: ( చౌటుప్పల్) చౌటుప్పల్ మండల్ మరియు మున్సిపల్ ఆధ్వర్యంలో యుపిఏ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు లక్కారం క్యాంప్ ఆఫీసులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బువ్ వెంకటయ్య కేకు కట్ చేశారు.ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ మాజీ కైర్మెన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ,బాబా సరిఫ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మొగుదాల రమేష్,శ్రీనివాస్ రెడ్డి,సైదులు గౌడ్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర




-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమాయ్యకుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక ) జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరేషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘంఅధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ.. జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.



# ఏకగ్రీవంగా ఎన్నికైన సాతిరి శ్రీధర్ రావు

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దామర గ్రామ పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాతిరి శ్రీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.సాతిరి శ్రీధర్ మాట్లాడుతూ ఏకగ్రీవముగా ఎన్నిక చేసిన నాయకులకు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని గ్రామ ప్రజల అందరి సహకారంతో అభివృద్ధి దిశగా ప్రణాళిక చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు.



# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల

## గెలుపును కృషి చేయాలి పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని పాశం వారి గూడెం గ్రామంలో బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు కొప్పోలు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వల్కి చంటి పోటీ చేస్తున్నందున అతనికి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు చంటి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు కార్యక్రమంలో మండల నాయకులు అయితేగోని క ృష? గౌడ్ కన్నబోయిన అంజయ్య కుమార్ గణేష్ కామల్ల లింగయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు

# దాసరిపల్లి గ్రామమ్యానిఫెస్టోవిడుదల



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గద్వాల ఇన్చార్జి బాసు హనుమం తు నాయుడు బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఇద్దుం గోవింద్ ఊరి ప్రజ లందరి సమక్షంలో గ్రామానికి చెందిన హామీల మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా నా ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలి పిస్తే గెలిచిన రోజు నుండి ఊరికి సేవ చేయడంలో నాక ృషి చేస్తానని ఇద్దుం గోవింద్ అన్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలుబత్తలయ్య,అవనిశ్రీ,ఆంజనేయులు,రాముడు,జయసింహచారి,మనోహర్,గుడిసెగోవిం ద్ ,హనుమంతు,బొజ్జన్న,పుండుకూర సర్వేష్,ఇద్దుం శీన్,భజ రన్న,బత్కన్న హన్మం తు,దర్సాబ్,భీ ముడు,తదితరులుపాల్గొన్నారు."దాసరిపల్లి గ్రామ మానిఫెస్టో"-గురుకుల ప్రవేశ పరీక్షకు మెటీరియల్ పంపిణీ. -గ్రామానికి ఒక గ్రంథాలయం ఏర్పాటు.-అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా లేబర్ కార్డు మంజూరు.-గ్రామంలో పెద్దలు నిర?యిం చిన శ్మాశాన స్థలం కోసం ఐదు లక్షల డబ్బులు.-దాసరిపల్లి నుండి బిజ్వారానికి విద్యార్థులకు వ్యాన్సౌకర్యం.-గ్రామంలోని ప్రతి వీధికి వీధిలైట్లను ఏర్పాటు.గ్రామ అవసరాల నిమిత్తం ఒక న్యాయ వాది నియామకం.ప్రతి వీధిలోని మురుగు కాలువలను నిర్మాణం.-ప్రతి నెల పశువుల వైద్యుడితో వైద్యం.-విద్య కొరకు ప్రత్యేక చొరవ ప్రభుత్వ పథకాలు అందరికీ తెలి సేలా నోటీసు బోర్డులు ఏర్పాటు.-గ్రామంలోని ప్రధాన స్థలాల్లో కూర్చోవడానికి సిమెంటు బెంచీలను ఏర్పాటు.పోలీసుల సహకారంతో గ్రామంలోసిసికెమెరాలుఏర్పాటు.-గ్రామంలోని విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు.-గ్రామ సమస్యల పరిష్కారానికి పెద్దమనుషుల కమిటీ ఏర్పాటు.-ప్రధాన పండుగలప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు.-బీటీ రోడ్లు మరియు సిసి రోడ్లు అవసరమైన చోట వేయిస్తాం.-గ్రామంలో అత్యవసర అవసరాల కోసం గ్రామ నిధిని ఏర్పాటు.-పలు ఎన్జీవోల సహకారం తీసుకొని గ్రామంలో అభివ ృద్ధికి సంబంధించినటువంటి పనులు చేయిస్తాం.-పింఛన్ అర్హత కలిగిన వారికి పింఛన్ చేయిస్తాం.ప్రతి నెల హెల్త్ క్యాంపులు.-పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణానికి క ృషి.-గ్రామంలో విద్యావంతులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులతో సలహాలకమిటీ.అంగన్వాడి భవనాల నిర్మాణానికి క ృషి.-ప్రతి సంవత్సరం గ్రామానికి చెందిన వారికి ఉత్తమ రైతు, ఉత్తమ విద్యార్థి, అవార్డుల ప్రధానం.- గ్రామ కమిటీలో మాజీ సైనికులకు మరియు జిల్లా, రాష్ట్రస్థాయిలో సేవ చేసినవా రికిప్రత్యేకగౌరవం.-గ్రామంలో పారిశుద్ధం కోసం ప్రత్యేకంగా చొరవ.-గ్రామంలో యువకుల చేత నెలకు ఒకసారి శ్రమదాన కార్యక్రమం.-సుంకులమ్మ గుడి నుండి వాగు వరకు మురికి కాలువల నిర్మా ణం.-దేవాలయం నుండి స్మశానం వరకు మురికి కాలువల నిర్మాణం.-ప్రతి నెల పోలీసుల చేత అవగాహన సద స్సు.-ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం మనందరి ఆకాంక్షల ప్రకారం ఊరిని అభివ ృద్ధి చేసుకుందాం వారు అన్నారు.



# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

సురుగు గౌరీ శ్రీనివాస్ సర్పంచ్ అభ్యర్థి ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్ )చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గుర్తు బ్యాట్ గుర్తు అని తెలియజేశారు.గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామ అభివ ృద్ధికి నిరంతరం పనిచేస్తానని గ్రామ ప్రజలతో మమేకమై ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొని ముందుంటానని తెలియజేశారు గ్రామ ప్రజలందరూ కూడా మా మీద దయ ఉంచి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.



# ఆటో యూనియన్ మద్దతు కోరిన హరికవిజయ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ఆటో యూనియన్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ గౌడ్ హామీ పత్రాన్ని విడుదల చేసి ఆటోయూనియన్ నాయకుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని కలిసి మద్దతు ఇవ్వావలసిందిగా కోరారు.కొండ హారికవిజయ్ కుమార్ మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 1ఆటో సర్వీస్ ఛార్జి లేకుండా 5 సంవత్సరములు మీ యొక్క ఆటో ఉచితంగా సర్వీస్ చేయబడును 2.ఐదు సంవత్సరములు ఉచితంగాఉ హెల్త్ ఇన్సూరెన్స్చేయబడును 3ఆటో సర్వీస్ చేసినప్పుడు స్పేర్ పార్ట్స్ సంబంధించిన అమౌంట్ ఈఎంఐ రూపంలో కట్టడానికి అవకాశం ఇస్తాను 4 ఆటో యూనియన్ కోసం ఫ్లాట్ ఇచ్చి షెడ్ నిర్మించి ఇస్తానని కొండ హారికవిజయ్ కుమార్ గౌడ్ ని సర్పంచిగా గెలిపించినట్లయితే .ఈ హామీలన్నీ దైవసాక్షిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

# బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

వారల గణేష్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 9: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వారాల గణేష్ గ్రామ ప్రజలను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుచున్నారు. గ్రామ అభివ ృద్ధికి నిరంతరం పనిచేస్తానని గ్రామ ప్రజలతో మమేకమై ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటానని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కూడా తన యందు దయ తలిచి సర్పంచ్ గా గెలిపించాలని వారల గణేష్ కోరుచున్నారు. అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థికి పట్టం కట్టండి, గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోండి. అవకాశం ఇచ్చి ఆదరించండి గెలిపించండి. శివంపేట గ్రామ అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు పేరుపేరునా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలలో శంభిపూర్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని యస్వియన్ ఫంక్షన్ హాల్ లో గురుస్వామి వివిఎస్ఆర్ వెంకట్, అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష?.అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం శ్రీధర్, నాయకులు నవీన్ ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.అనంతరం పటాన్ చెరువు నియోజకవర్గం గడ్డపోతారంలోని పులిగిల్లా ఫంక్షన్ హాల్ లో మాజీ సర్పంచ్ పులిగిల్లా ప్రకాష్ చారి ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు, ప్రతి ఒక్కరు రోజు ఎంతో బిజీగా జీవనం కొనసాగిస్తున్నారు దానితో పాటు కొంత ఆధ్యాత్మికతకు కూడా సమయం కేటాయిస్తే అందరూ భక్తి శ్రద్ధలతో పాటు సుఖ సంతోషంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కన్నుల పండుగగా 'పంబా ఆరాట్" మహోత్సవం...

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 09 డిసెంబర్ 2025.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి 25 ( పంచవి%శీ%శతి) మండల పూజ మహోత్సవ ఆహ్వానం రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలు...శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి "పంభాఆరట్" మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మ శ్రీ. శంకరన్ నంబూద్రి ( శబరిమాల మేల్ శాంతి) గారు నిర్వహించిన ప్రత్యేక "అభిషేక పూజ"లో పాల్గొన్న గౌరవ శ్రీ పెద్ది దంపతులు..... లిధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి 25 వ మండల పూజ లి"పంభా ఆరట్" %ఉ% మహా అన్నదాన కార్యక్రమం మాదన్నపేట చెరువు వద్ద నిర్వహించిన గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి. కేరళ సంప్రదాయబద్ధంగా అయ్యప్ప స్వామికి పూజలు. బోనాలు, కోలాటాలు, వాయిద్యాలతో ఊరేగింపు. అయ్యప్ప స్వామికి జల స్నానాలు, అష్టాభిషేకాలు. మార్మోగిన శరణుఘోష, వేలాదిగా తరలివచ్చిన జనం. నర్సంపేట పట్టణంలో కొలువుదీరిన అయ్యప్ప భక్తులు... వేలాదిగా తరలివచ్చిన భక్తులు, ప్రజలు...మాదన్నపేట కట్టపై అయ్యప్ప స్వామి వారి జల క్రీడలు.. ఈ ప్రాంత రైతు బిడ్డగా గత 25 సంవత్సరాలుగా పంబా ఆరాట్ మహోత్సవ మహా అన్నదాన ( పంబా సద్ది) కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి. అభిషేకాన్ని తిలకించడానికి మాదన్నపేట చెరువుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు.ఈ పూజాభిషేఖాన్ని నర్సంపేట ప్రాంత ప్రజల శ్రేయస్సు కొరకు గత 25 సంవత్సరాలుగా అంకితమిస్తున్న మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ....అయ్యప్ప స్వామి వారి జల క్రీడలు చేసే గొప్ప అదృష్టాన్ని అవకాశాన్ని రావాలని చెప్పి ఆలోచించినటువంటి శుభ ఘడియలు . రెండు పంటలకు గోదావరి జలాలు ఈ నియోజకవర్గానికి ఈ ప్రాంతానికి అయ్యప్ప ఆశీర్వాదంతో సాధన జరిగింది ఇవాళ ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండేటువంటి అన్ని రకాల అవకాశాలు ఆశీర్వాదాలు ఆ భగవంతుడు మనందరికీ మన ప్రాంతాన్ని కల్పించారు ప్రతి గ్రామం ప్రతి పల్లె అదుతేంగా అందరు కూడా ఆయురారోగ్యాలతో విద్యార్థులతో చరిత్రకు ఎక్కి కీర్తి ప్రతిష్టలు సంపాదించినటువంటి ప్రాంతంగా మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భవిష్యత్తులో కూడా చెందాలని చెప్పి ఆ భగవంతుడికి 25 సంవత్సరాలుగా పంబ ఆరట్టు కొనసాగితే 23 సంవత్సరాలు పంబా ఆరట్టు లో అన్నదానం అంటే భిక్ష పెట్టేటువంటి గొప్ప అవకాశాన్ని కల్పించినటువంటి అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు.... ఈ ప్రాంతం ఒకప్పుడు అయ్యప్ప పంబా ఆరట్టు ప్రారంభ సందర్భంగా ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులకి ఇవాల్టి పరిస్థితులకు చాలా మార్పు వచ్చింది మరింత మహాదుతేం తప్పకుండా వారి యొక్క ఆశీర్వాదంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలి మంది పిల్లలు కూడా విద్యార్థులతో ఆయురారోగ్యాలతో రెండు పంటలతో రైతాంగం కూడా సుభిక్షంగా ఉండాలి గ్రామీణార్థిక వ్యవస్థ బలపడాలి అన్ని రకాల మౌలిక వసతులు ఈ ప్రాంతానికి రావాలని అయ్యప్ప పంపారటులో మొట్టమొదటి మరి అన్నదాతగా ఆనాడు నేను సంకల్పించి నేను ఇందులోకి వచ్చానుదాదాపుగా దేవుడు ఇచ్చినటువంటి శక్తిని ఈ ప్రాంత ప్రజల యొక్క ఆయురారోగ్యాలు విద్య, అభివృద్ధి, రవాణాభివృద్ధి గ్రామాల అభివృద్ధి పట్టణ అభివృద్ధి అన్నిటికి సంబంధించిన రైతన్న అభివృద్ధి కోసం గోదావరి జలాలను తీసుకొచ్చి పాకాల, రంగయ్య చెరువు, నడుపుతున్నటువంటి మాదన్నపేట కూడా గోదావరి అమ్మను తల్లిని ఇక్కడ తీసుకొచ్చి గొప్ప అవకాశం కల్పించినటువంటి ఆ దేవుడి ఆశీర్వాదానికి జీవితకాలం మరి ఏం చేసినా తక్కువే ..

ఇట్లు .మీ పెద్ది సుదర్శన్ రెడ్డి.



## 56వ వార్షిక భద్రత వారోత్సవాలు విజయవంతం



ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9 /కొత్తగూడెం: సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని జి.వి.టి.సి (సామూహిక వృత్తి శిక్షణ కేంద్రం) నందు 56వ వార్షిక భద్రత వారోత్సవాలు ఈరోజు ఘనంగా జరిగాయి. సంస్థలో 'జీరో హాం' లక్ష్యంతో బొగ్గు ఉత్పత్తి సాధించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.వారోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రత వారోత్సవాల తనిఖీ బృందంను ఆహ్వానించారు. కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ శ్రీ ఎం.వి. నరసింహ రావు, వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి (ఎస్.ఓ.టు జిఎం), సభ్యులు వి.వి. మధుకర్ (డిజిఎం-ఎస్ఎంఎంసి), వి. వెంకట రాజు (డివై ఎస్ఈ-ఈ%ఉ%ఎం), జి.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, జి.వి.టి.సి సిబ్బంది, శిక్షణ పొందుతున్న ఉద్యోగులు, అప్రెంటిస్ సిబ్బంది అంతా కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, రక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ కళాబృందం వారు భూగర్భ గనిలో పనితీరును వివరించేలా చిరు నాటికను ప్రదర్శించి, ఉద్యోగస్తులకు రక్షణ సూత్రాలను మరోసారి గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిఎం ఎం.వి. నరసింహ రావు మరియు కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ గారు భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలనేది వారి ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.నరసింహారావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భూగర్భ గనిలో, ఉపరితల గనులలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, పని చేసేటప్పుడు పని మీదే ధ్యాస ఉంచినట్లయితే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చు," అని అన్నారు. ప్రతి ఒక్కరూ కేటాయించిన పని స్థలాల్లో భద్రతతో పనిచేస్తే సింగరేణిలో 'జీరో పర్సెంట్ యాక్సిడెంట్' లక్ష్యంతో ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, సెల్ ఫోన్ వినియోగాన్ని పక్కన పెట్టి పనిపై దృష్టి సారించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ప్రసంగాల అనంతరం, ఇంచార్జి జిఎం మరియు కమిటీ బృందం జి.వి.టి.సిలోని భూగర్భగని మరియు ఉపరితల గనిలలో జరుగు పనులను తెలియజేసే నమూనాలను తిలకించారు. ఈ నమూనాలు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో భద్రతా విధానాలను అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి.ఈ ముఖ్యమైన కార్యక్రమంలో వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి, సభ్యులు వి.వి. మధుకర్, వి. వెంకటరాజులతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, జీవిటిసి మేనేజర్ జి. లక్ష్మణ్, అధికారి కే. చంద్రశేఖర్, ఇతర అధికారులు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, అప్రెంటిస్షిప్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ...

ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళ వారం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా గద్వాలజిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో 10 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గతేడాది ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జయ జయహే తెలంగాణ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పరిపాలన అధికారి భూపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09 నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాస్తవ్యులు జరీనా యొక్క కుమార్తె సోఫియా పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ అవంతిపురంలో వృద్ధుల ఆశ్రమంలో ఉన్న సంతాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనయేత్రిఫౌండేషన్ జరీనా ,తాజ్ బాబా, అమీర్ అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలీ న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ శివ లీల , పోగుల సందీప్ , పాల్గొన్నారు

## మృత దేహానికి పూలమాలేసి నివాళులర్పించిన పాపయ్య పేట ఆటో యూనియన్ అధ్యక్షుడు కన్నం వెంకన్న, ఉపాధ్యక్షుడు కత్తి అనిల్.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 09 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు (గడ్డం రాజు) అనారోగ్యంతో మరణించారు అధ్యక్షుడు కన్నం వెంకన్న , ఉపాధ్యక్షుడు కత్తి అనిల్ , స్థానిక ఆటో యూనియన్ కార్యవర్గం మరియు సభ్యులుతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ సభ్యులు కార్యవర్గం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## చైన్ - స్నాచింగ్ వ్యక్తి అరెస్టు...




వివరాలను వెల్లడించిన కొమరవెల్లి ఎస్ఐ మహేష్. ప్రజా గొంతుక కొమురవెల్లి : గత నెల 29వ తేదీ రోజున చైన్ - స్నాచింగ్ జరిగిన చోరీ సంఘటన కొమురవెల్లి లో జరిగింది. ఈ ఘటన పై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ విచారణలో ప్రత్యేక బుందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నమ్మదగిన సమాచారంతో నిందితుడు తిగుల రజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి దొంగలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని నాయస్థానంలో హాజరుపరచగా జ్యూడిషల్ రిమాండ్కు తరలించినట్లు స్థానిక ఎస్సై మహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రల పరిరక్షణ కోసం ఉన్నట్లు ఆయన అన్నారు.

## హాలియా రిటైడ్ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:09అక్షర కిరణం స్వఛరేద సేవా సొసైటీ... మానసిక దివ్యా%శీ%గుల ఆశ్రమం. వారి ఆధ్వర్యం.లో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధి గా.సి డబ్ల్యూ డి చైర్మెన్.చింత కృష? రిటైడ్ ఉద్యోగుల సంఘం.నుండి. యుగే%శీ%ధర్ రెడ్డి పాండరయ్య హన్మిరెడ్డి రమేష్ మరియు త్రిపురారం.అధ్యక్షులునారాయణ రెడ్డి.పి ఏ పల్లి నుండి నేతల జానయ్య.మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి.ముదిగొండ వెంకటేశ్వర్లు.ఆలీ%శీ% ఖాన్ పౌండేషన్. వాలి.మరియు అక్షర కిరణం నిర్వాహకులు.. మేదరి కిరణ్ కుమార్..అధ్యక్షతన జరిగింది ఈ నాటి భోజనం.దాత:తభిత పోలీస్ దాస్ కేక్ మీనాక్షి స్వీట్ హౌజ్..మెమో%శీ%టోస్ శివ.అందించారు.. అక్షర కిరణం స్వఛరేద సేవా సొసైటీ నుండి..6 మంది దివ్యాంగులకు.. సన్మాన%శీ% చేయడం జరిగింది.రిటైర్డ్ ఉద్యోగులు.అక్షర కిరణం మానసిక దివ్యా%శీ%గుల ఆశ్రమం.కి 10.వేల రూపాయలు..అందించారు.అలాగే యుగంధర్ రెడ్డి హన్మీ రెడ్డి 50 కేజీల బియ్యం అందించారు.. పెద్దవూర పి ఏ పల్లి హాలియా త్రిపురారం. మండలాల దివ్యాంగులు.. పాల్గొన్నారు.



## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం చౌటుప్పల్ పాలకమండలి ఎన్నికల కొరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన పత్రమును దేవస్థానం ధర్మకర్తల మండలి సమక్షంలో ఎన్నికల అధికారి బడుగు శ్రీరాములు విడుదల చేయనైనది.ఈనెల 20వ తేదీ రోజున నామినేషన్లు, 22 డిసెంబర్ 2025 రోజున ఎన్నికలు నిర్వహించి దేవస్థానం నూతన పాలకమండల్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య, గోశిక స్వామి,వనం ధనంజయ,దేవస్థాన అధ్యక్షులుగోషిక నరసింహ , ప్రధాన కార్యదర్శి గోశిక భావనా ఎళీళీషి, పురోహితులు గంజి నరసింహులు పంతులు తదితరులు ఎన్నికల ప్రకటన పత్రం విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల అధికారిశ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం చౌటుప్పల వారు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10
డిసెంబర్2025



# -గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బందిని కేంద్రాలకు కేటాయించే మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు.

-జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు.మంగళవారం ఐడీఓసీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరె న్స్‌లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎన్నికల సాధారణ పరిశీల కులు గంగాధర్ తో కలిసి మొదటి విడత పోలింగ్ సిబ్బందికి సంబం ధించి మూడవ ర్యాండమైజేషన్‌ను జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవే క్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గద్వా ల్,ధరూర్,గట్టు,కేటీదొడ్డి మండలాల్లో కలిపి ఉన్న మొత్తం 974 పోలింగ్ స్టేషన్లు ఈ ర్యాండమైజేషన్‌లో భాగమ య్యాయని,వీటికి సంబంధించిన 1,50,672 మంది ఓటర్ల డేటాను సమగ్రంగా పరిగణలోకి తీసుకు న్నామని తెలిపారు.మొదటి విడతలో మొత్తం 974 పోలింగ్ కేంద్రాల్లో 135 కేంద్రాలు ఏకగ్రీవ గ్రామాలకు చెందినందున,మిగతా పోలింగ్ స్టేషన్లకు కావాల్సిన సిబ్బంది టీముల కేటాయింపు పూర్తిచేయబడిందని తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో 2 మంది సభ్యులతో 601 టీములు,3 మంది సభ్యులతో 238 టీములు మొత్తం 839 పోలింగ్ టీములు సిద్ధం చేసినట్లు తెలిపారు.ప్రతి మండలంలోని పోలింగ్ స్టేషన్ల సంఖ్య,గ్రామపంచాయతీల సంఖ్య,ఓటర్ల వివరాలు, అవసరమైన పోలింగ్ సిబ్బంది వంటి అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకుని సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా పోలింగ్ టీములను కేటాయించినట్లు వివరించారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణను పూర్తిగా పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు అన్ని చర్యలు తీసుకు న్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్, ఈడియం శివ,సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చెరువుగట్టు బి ఆర్ఎస్‌పార్టీసర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్లు







నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09 నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నడింపల్లి శ్రీను స్వామి మంజుల మంగళవారం రోజున ప్రచారంలో భాగంగా చెరువుగట్టు గ్రామ మహిళలు ప్రజలు పార్టీ నాయకులు పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ ప్రచారంలో ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది బి ఆర్ ఎస్ కి మద్దతుగా గ్రామ పంచాయతీ ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారు నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లా రమణ బాలకృష్ణ అన్ని వార్డులలో ప్రచారం చేయడం జరిగింది




# బంతి గుర్తుకు ఓటేసి గెలిపించండి.

గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్ల శోభ స్వామి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 9: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి బొల్ల శోభ స్వామి గ్రామ సర్పంచి అభ్యర్థిగా నిలుచున్నారు కావున బంతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరు. మార్పు జరగాలంటే, మార్పు అనే మార్గం వైపు అడుగు వేస్తున్న పట్టుదల ఉన్న నాయకునికి మద్దతు ఇవ్వండి, పాలకున్ని కాదు మీ సేవకున్ని, మన గ్రామ భవిష్యత్తు మీ చేతుల్లో, ఆశీర్వదించి,ఆదరించండి గెలిపించండి. గుండ్లపల్లి గ్రామ స్వతంత్ర అభ్యర్థి బొల్ల శోభ స్వామి గ్రామ ప్రజలను కోరుచున్నారు.







# పుట్టిన రోజున వృద్ధాశ్రమంలో పండ్లు కూరగాయలు పంపిణీ కార్యక్రమం..

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:09 న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా శాంతి మహిళా వృద్ధాశ్రమంలో డాక్టర్ శివ లీల మిర్యాలగూడ పట్టణానికి చెందిన జరీనా దంపతుల కుమార్తె సోఫియా పుట్టినరోజు సందర్భంగా శివలీల ఆధ్వర్యంలో పిచ్చమ్మ కి కూరగాయలు, పండ్లు సోఫియా పుట్టినరోజు సందర్భంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిచ్చమ్మ శాంత మరియు ఆర్ఎంపీ డాక్టర్ గాదె నరసింహ పాల్గొన్నారు ప్రతి ఒక్కరు సేవాభావంతో నెలగాలని శివ లీల తెలియజేశారు



# బీఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి నడింపల్లి శ్రీను స్వామి ప్రచారానికి అశేష స్పందన

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:డిసెంబర్:09 సర్పంచ్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ నార్కెట్ పల్లి మండలం చెర్వుగట్టు లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి నడింపెల్లి శ్రీను స్వామి మంజుల ప్రచారానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో ఆయన అన్ని వార్డుల్లో తిరిగి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అంతటా ఆయన ప్రచారానికి జనం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లా రమణ, బాలకృష్ణ, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దమ్మాయిగూడెం: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను టీపీసీసీ మీడియా %డ% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా ఆధ్వర్యంలో లక్ష్మీనగరం సెంటర్ నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది కనుబుద్ది దేవా మాట్లాడుతు 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, మహిళా అధ్యక్షురాలు మద్ది కుమారి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరప అప్పలరెడ్డి, గద్దం బాలాజీ,లంక శివ, డింగి సందీప్ రెడ్డి, కెల్లా శేఖర్, ములకపాడు లక్ష్మీనగరం సర్పంచ్ అభ్యర్థులు పర్షిక తులసమ్మ, మడకం ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు

# టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సంయుక్త కార్యదర్శి గా సీనియర్ జర్నలిస్ట్ టి రమేష్ రెండవసారిఏకగ్రీవంగాఎన్నిక




కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ లో టి.డబ్ల్యూ.జె.ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సంయుక్త కార్యదర్శి గా సీనియర్ జర్నలిస్ట్ టి రమేష్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాటలుతు సీనియర్ జర్నలిస్ట్ గా జర్నలిస్ట్ ల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో అందరిని ముందుంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య కు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ కు మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జర్నలిస్ట్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు.



# జెల్లా అఖిల అనిల్ కుమార్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో జెల్ల అఖిల,అనిల్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన జెల్ల అఖిల,అనిల్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్లు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ జెల్ల అఖిల,అనిల్ కుమార్ అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. రంగధాములపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణను జాగ్రత్తగా నిర్వహించాలి....

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:డిసెంబర్:09 నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని పీ పాల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ %డ% రిసెప్షన్ సెంటర్‌ను తనిఖీ జిల్లా కలెక్టర్ఎన్నికల సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్లు,పోలింగ్ బాక్సులను స్వయంగా పరిశీలించి వివరాలు సేకరణ.ప్రతి కిట్‌ను చెక్‌లిస్ట్‌తో తప్పనిసరిగా పోల్చి పంపిణీ చేయాలని సూచన...పోలింగ్ అనంతరం రిసెప్షన్ సమయంలో కూడా క్షుణ్ణంగా పరిశీలన, రికార్డింగ్, ధృవీకరణ జరపాలని ఆదేశాలు...సెంటర్లో భద్రతా ప్రమాణాలు,సీసీ కెమెరాలు,త్రాగునీరు, ర్యాంపులు,వీల్‌చైర్లు, లైటింగ్ వంటి అవసర సౌకర్యాలను సమకూర్చాలని అధికారులకు సూచన...

బుధవారం10
డిసెంబర్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ బరిలో ఏడుగురు సర్పంచ్ అభ్యర్థులు




వెంకటాపురం, డిసెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల, పరిధిలోని 18 గ్రామ పంచాయతీలలో నామినేషన్‌ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం పూర్తయ్యింది. ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు తుది పోటీదారుల జాబితాను నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు. పలు పంచాయతీలలో ఉపసంహరణలు తక్కువగా ఉండటంతో బహుముఖ, చతుర్ముఖ, త్రిముఖ పోటీలు అనివార్యమయ్యాయి. అభ్యర్థుల స్పష్టత రావడంతో గ్రామాలు ఎన్నికల రంగంలోకి దిగాయి. అర్బన్ క్యారెక్టర్ కలిగిన వెంకటాపురం మేజర్ పంచాయతీలో సర్పంచ్ పదవికి ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలవడం ఈసారి ఎన్నికలకు ప్రధాన ఆకర్షణగా మారింది. మేజర్ పంచాయతీలో నాలుగు వేలకు పైగా ఓటర్లు నమోదు కావడంతో పోటీ మరింత హెూరాహెూరీగా సాగనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, సీపీఐ ఇతర సంఘాలు, కూటములు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో రాజకీయ పరంగా ఈ పంచాయతీ హాట్‌స్పాట్‌గా మారింది. ఎన్నికల గుర్తులు కేటాయించడంతో అభ్యర్థుల మద్దతుదారులు ఫ్లెక్సీ దుకాణాలు, జిరాక్స్ కేంద్రాలు, ప్రింటింగ్ షాపుల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ప్రచార సామగ్రి సిద్ధం చేసుకోవడానికి కార్యకర్తలు పోటీ పడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు.

## పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే . పాయం వెంకటేశ్వర్లు. సుడిగాలి పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/9అశ్వాపురం మండల వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ప్రజల అభివృద్ధికి దారితీసే కీలక అడుగు అని ప్రజల్లో స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రచార యాత్ర సందర్భంగా ఆయన ప్రజలతో నేరుగా మాట్లాడి, గ్రామ స్థాయి సమస్యలు, అభివృద్ధి అవసరాలు, భవిష్యత్ ప్రణాళికలను వినిపిస్తూ, కాంట్రిబ్యూషన్ ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా ఆయన వివరించిన ముఖ్య అంశాలు:గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలంటే స్ఫూర్తిదాయక నాయకత్వం అవసరంగ్రామ పంచాయతీలే గ్రామాల పురోగతికి పునాది అనిప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల నాయకత్వం అత్యంత కీలకం అనిప్రస్తుత పరిస్థితుల్లో గ్రామస్థాయి నాయకత్వం బలంగా ఉంటేనే భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు పోతాయనిఆయన స్పష్టంగా తెలియజేసిన ముఖ్య సందేశం:“మన గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి కుటుంబం మెరుగైన జీవన ప్రమాణాల కోసం,కాంగ్రెస్పార్టీనిలబెట్టినఅభ్యర్థులందరినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిది.గ్రామ ప్రజలందరూ కలిసి నిలబడితే అశ్వాపురం మండలంఅభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన వివరించినట్టు ప్రచారంలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అశ్వాపురంమండలంలోనిఅభ్యర్థులుగొందిగూడెం . కాకా రాములుజి.కొత్తూరు .కోంద్రు అంజమ్మవెంకటాపురం . మడకం మూలమ్మ ఎలకలగూడెం .గురక కౌశల్యమల్లెలమడుగు .మచ్చ నరసింహారావుమొండికుంట .కుదునూరు కావ్య రెడ్డి.సీతారాంపురం .సప్క పిచ్చయ్యతుమ్మలచెరువు ఎట్ట




## ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి ఎస్సై కృష్ణ రెడ్డి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండడంతో అన్ని నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు ఈరోజు మండలంలోని రాఘవపట్నం ,గుంజపడుగు, వెలుగుమట్ల ,చందోలి, దమ్మన్నపేట మరియు శ్రీరాములపల్లి గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అలాగే ఎన్నికల సమయంలో వాట్సఅప్ లో గాని, ఇతర సోషల్ మీడియా లో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదు. మరియు రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదు అనిఅన్ని వాట్స అప్ గ్రూప్ లు మరియు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయి. ఓటర్స్ అందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎన్నికల నియామవలి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సూచించినైనది.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని , కేసిరెడ్డి పల్లె గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గాలి కృష్ణ ప్రచారంలో ముమ్మరంగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా గాలి కృష్ణ మాట్లాడుతూ గ్రామం లో కొన్నిచోట్ల అండర్ డ్రైనేజ్ సమస్య, రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు, కొన్ని వాడలలో మంచినీటి సమస్య ను తను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు, అవసరాలు ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న గాలి కృష్ణ, తన ఆర్ఎంపీ సేవల ద్వారా ప్రజల నాడి తెలుసుకున్న అనుభవం రాజకీయ జీవితంలో కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ ప్రభావం కాకుండా ప్రజలే తన బలం అని గాలి కృష్ణ పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మద్దతు కోరుతున్న ఆయనకు స్థానిక ప్రజల నుంచి స్పందన లభిస్తోంది.

## గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి అని వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోడుగు రేణుక కమలకర్ అన్నారు. వారికోసం వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో నల్ల నాగుల వెంకన్న ప్రచారంలో పాల్గొన్నారు. వారి కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం నిత్యం మీలో కలిసి ఉన్నామని, ప్రతి కుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యను నా సమస్య భావించి మీకు చేదోడుగా ఉన్నామని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి సహాయం చేయడం కోసమైనా ముందంజలో ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికీ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా సేవలో మీకోసం పనిచేశామన్నారు.ఏలాంటి పక్షపాతానికి లోనవ్వకుండా, గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ రూపులేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని, కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.